


తెలంగాణకు నిత్యస్ఫూర్తి
జయశంకర్ సార్ జయంతి నేడు

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 6.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 62 ‖ వెల (Price) రూ.6.50

మంగళగౌరీ వ్రతం

మంగళవారం, సూర్యోదయం: 5-57, సూర్యాస్తమయం: 6-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 7-59 వరకు. నక్షత్రం: మఖ సాయంత్రం 5-44 వరకు. వర్జ్యం: రాత్రి 2-40 నుంచి తెల్లవారుజామున 4-27 వరకు. రాహుకాలం: పగలు 3-33 నుంచి సాయంత్రం 5-09 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-14 నుంచి రాత్రి 11-59 వరకు. అమృతకాలం: పగలు 3-05 నుంచి పగలు 4-51 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# నీకు రుణమాఫీ కాదయ్యా!

• రుణ విలాపం



ఫొటోలో కంటతడి పెడుతూ కనిపిస్తున్న వ్యక్తి వడ్డె చంద్రయ్య. మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలం చంద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన రైతు. రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబం. సాగు కోసం బ్యాంకులో తీసుకున్న 70వేల లోన్.. కాంగ్రెస్ రుణమాఫీతో తీరుతుందని ఆశపడ్డాడు. అన్ని అర్హతలున్నా ఆయన రుణం మాఫీ కాలేదు. దిక్కుతోచక సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి ప్రజావాణిలో విన్నవించుకుంటూ ఇలా విలపించారు.

## సర్కారు మాఫీ వర్తించదంటున్న బ్యాంకర్లు

## ప్రజావాణిలో బోరున విలపించిన పేదరైతు

### రుణమాఫీ కాని రైతులు లక్షల్లో

- గతంకంటే లబ్ధిదారులు ఎందుకు తగ్గారు?
- కాంగ్రెస్‌పై రైతులకు భ్రమలు తొలిగాయి
- పాస్‌బుక్ ఉన్నా వర్తించని రుణమాఫీ
- చర్చకు సిద్ధమా?.. నిరంజన్‌రెడ్డి సవాల్

హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రుణమాఫీ కాని రైతులు లక్షల సంఖ్యలో ఉన్నారని, వారికి అండగా నిలిచేందుకు తెలంగాణభవన్‌లో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశామని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వెల్లడించారు. ఈ ప్రత్యేక సెల్‌లో ఇద్దరు నిపుణులు అందుబాటులో › 2వ పేజీలో




**83748 52619**

మాఫీ బాధితుల కోసం బీఆర్‌ఎస్ వాట్సాప్ నంబర్

- తెలంగాణభవన్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు
- రైతుల, రుణాల వివరాలు పంపాలంటూ సూచన
- ఐదు గంటల్లోనే 15 వేలకు పైగా ఫిర్యాదులు › 2

### అప్పు కట్టించుకోని బ్యాంకులు!

- 2 లక్షలకుపైగా రుణం ఉన్న రైతులకు కొత్త చిక్కు
- ఆపై మొత్తం చెల్లిస్తేనే మాఫీ చేస్తామని సర్కార్ మెలిక
- అప్పో సప్పో చేసి చెల్లింపులకు సిద్ధమవుతున్న రైతులు
- ఇప్పుడు అక్కరలేదంటున్న బ్యాంకు అధికారులు
- దిక్కుతోచని స్థితిలో రైతులు

› 2



### బంగ్లా షేక్.. హసీనా ఔట్

- బంగ్లాదేశ్‌లో తీవ్ర రాజకీయ సంక్షోభం
- ఆర్మీ అల్టిమేటంతో ప్రధాని రాజీనామా
- సోదరితో కలిసి విమానంలో భారత్‌కు
- ఆర్మీ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం
- ప్రధాని నివాసంలో ఆందోళనకారుల లూటీ
- సర్కారును కూల్చిన ఉద్యోగ రిజర్వేషన్ల అంశం

బంగ్లాదేశ్‌లో సోమవారం తీవ్ర రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఉద్యోగ రిజర్వేషన్ల చిచ్చు కారణంగా అదుపు తప్పిన అల్లర్ల నేపథ్యంలో ప్రభుత్వం కుప్పకూలింది. ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి సోదరితో కలిసి భారత్‌కు వచ్చారు. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆర్మీ చీఫ్ ప్రకటించారు. ప్రజలంతా శాంతియుతంగా ఉండాలని కోరారు. పొరుగు దేశంలో పరిస్థితిని గమనించిన భారత ప్రభుత్వం.. సరిహద్దుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలంటూ బీఎస్‌ఎఫ్‌ను ఆదేశించింది. › 7

# మెడికల్ సీట్లలో లోకల్‌కు కోత

## అడ్మిషన్లలో స్థానికతకు అన్యాయం.. రాష్ట్ర ప్రభుత్వ తాజా ఉత్తర్వులతో తీవ్ర నష్టం



### ఇలాంటి విద్యార్థులు ఎందరో!

ఈ ఫొటోలోని అమ్మాయి పేరు కొంగర స్ఫూర్తి. హనుమకొండలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివింది. ఇంటర్మీడియట్‌ను ఏపీలోని విజయవాడలో పూర్తిచేసింది. నీట్‌లో ఎస్సీ క్యాటగిరీలో ఆలిండియా ర్యాంకు 35,655 సాధించింది. గత ప్రభుత్వ విధానాల ప్రకారం ఆమెకు స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుంది. 6-12(ఇంటర్) వరకు గరిష్ఠంగా ఎక్కడ నాలుగేండ్లు చదివితే అక్కడ స్థానికులుగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పరిగణించింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం గత నెల 19న జారీచేసిన జీవో 33 ప్రకారం ఆమె నాన్‌లోకల్. ఈ జీవో ప్రకారం 9-12(ఇంటర్) వరకు తెలంగాణలో చదివిన వాళ్లే స్థానికులు. హైదరాబాద్‌లో ఉన్నతస్థాయి కార్పొరేట్ విద్యాసంస్థలు ఉన్నందున, ఇక్కడ మెరుగైన బోధన లభిస్తుందనే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి 9వ తరగతి నుంచి ఇంటర్ చదివిన వాళ్లు ఇప్పుడు స్థానికులు అయిపోయారు. అస్థిత్వం కోసం పోరాడిన తెలంగాణలో, ఇక్కడి బిడ్డలే ఇప్పుడు నాన్‌లోకల్‌గా మారిపోతున్నారు.

- నిరుటి వరకు 6 నుంచి ఇంటర్ దాక ఏవైనా నాలుగేండ్లు ప్రామాణికం
- ఇప్పుడు 9 నుంచి ఇంటర్ వరకే!
- హైదరాబాద్‌లో చదువుకున్న ఇతర రాష్ట్రాల వారికీ లభించనున్న స్థానికత
- తెలంగాణలో పుట్టి ఇతర రాష్ట్రాల్లో చదివిన వారు స్థానికులు కానట్టే!
- ఏపీ విద్యార్థుల ప్రయోజనం కోసమా? ప్రైవేటు కాలేజీల లబ్ధి కోసమా?



రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్లు: 8,715
ప్రభుత్వ కాలేజీల్లో సీట్లు: 4,115
కన్వీనర్ కోటా: 3,498
నేషనల్ పూల్ సీట్లు : 617
ప్రైవేట్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లు: 4,600
కన్వీనర్ కోటా సీట్లు : 2,300

వరంగల్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నిబంధనలు తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసేలా ఉన్నాయి. స్థానికతపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వులతో తెలంగాణ పిల్లలకు నష్టం జరుగుతున్నది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఈ నెల 3న నోటిఫికేషన్ జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం విద్యాసంస్థల అడ్మిషన్లలో 2014 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు కోటా ఉన్నది. ఈ చట్టంలో పేర్కొన్న గడువు ముగిసిన నేపథ్యంలో తాజా అడ్మిషన్ల ప్రక్రియ కోసం కాళోజీ హెల్త్ యూనివర్సిటీ మార్గదర్శకాలు విడుదల చేసింది. స్థానికత నిర్ధారణపై గతంలో ఉన్న నిబంధనల్లో మార్పులు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జూలై 19న జారీ చేసిన 33జీవో ప్రకారం స్థానికత నిబంధనలను పేర్కొన్నట్టు తెలిపింది. ఈ నిబంధనలతో అన్యాయం జరిగేలా ఉన్నదని స్థానిక విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 9వ తరగతి › 6వ పేజీలో



### నిండా ముంచిన బ్లాక్ మండే

- భీకర నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు
- సెన్సెక్స్ 2,222, నిఫ్టీ 662 పాయింట్లు పతనం
- ఒక్కరోజే రూ.15.32 లక్షల కోట్ల సంపద ఆవిరి
- చుట్టుముట్టిన అమెరికా మాంద్యం భయాలు

అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆవరించిన భయాలు.. ప్రపంచ మార్కెట్లను వణికించాయి. సోమవారం భారత్‌సహా ప్రధాన ఆసియా, ఐరోపా మార్కెట్లు కుప్పకూలాయి. మదుపరులు ఒక్కసారిగా లాభాల స్వీకరణకు తెగబడ్డారు. దీంతో అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఫలితంగా బీఎస్‌ఈ సెన్సెక్స్ 2,222.55 పాయింట్లు పతనమై 80వేల మార్కుకు దిగువన 78,759.40 వద్దకు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 662.10 పాయింట్లు క్షీణించి 24,055.60 వద్దకు దిగజారింది. దీంతో జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాల దెబ్బకు మార్కెట్ కుదేలైన తర్వాత మళ్లీ ఇప్పుడే భారీ నష్టా లను చవిచూసింది. ఒక్కరోజే రూ.15.32 లక్షల కోట్ల మదుపరుల సంపద హరించుకుపోయింది. › 12



### క్రో అంటే కోటి!

**రవాణా శాఖలో ఘరానా వసూళ్లు!**

**ప్రభుత్వ పెద్దల సన్నిహితుడి కనుసన్నల్లో వ్యవహారం**

- విచ్చలవిడిగా మామూళ్ల దందా
- 13 ఆర్టీఏ చెక్‌పోస్టుల ద్వారా రోజుకు కోటికి పైగా వసూల్?
- కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు?
- రవాణాశాఖ ఉద్యోగుల పేర్లతో లేఖలు వైరల్

› 2

# ఉప ఎన్నికలు తప్పవు

## ఫిరాయింపుదారులకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తాం: కేటీఆర్




సోమవారం ఢిల్లీలో ప్రముఖ న్యాయవాదులతో భేటీ అయిన కేటీఆర్, హరీశ్, జగదీశ్, గంగుల, కొత్త ప్రభాకర్‌రెడ్డి, వద్దిరాజు తదితరులు

- ఫిరాయింపులపై సుప్రీంకు వెళ్లే యోచనలో బీఆర్‌ఎస్
- ఢిల్లీలో రాజ్యాంగ నిపుణులు, న్యాయకోవిదులతో కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ

హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉపఎన్నికలు తప్పవని, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపులపై సుద్దులు చెప్తూ తెలంగాణలో మాత్రం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నదని మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయకోవిదులతో, రాజ్యాంగ నిపుణులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆధ్వర్యంలో నాయకుల బృందం చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పార్టీ ఫిరాయింపుల విషయంలో ఇప్పటికే › 2వ పేజీలో

## స్పీకర్ చర్యలు తీసుకోరా?

- నెల గడిచింది.. మరో 3 నెలలైనా ఇంతేనా?
- కేసు కొలిక్కివచ్చే వరకూ నిర్ణయం తీసుకోరా?
- ఫిరాయింపులపై ఏజీని ప్రశ్నించిన హైకోర్టు



హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల విషయంలో చర్యలు లేకపోవడంపై రాష్ట్ర హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలకు తాము ఆదేశాలు జారీచేసే వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా? అని అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది. నెలల కాలం గడిచిపోయిందని, అయినా స్పీకర్ ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ఏజీని నిలదీసింది. కోర్టు ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషన్లపై › 2వ పేజీలో



### విస్తరణ దిశగా కాగ్నిజెంట్

- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
- దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
- అమెరికాలో సీఎంతో కంపెనీ ప్రతినిధుల చర్చలు

› 6



### స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

అమెరికా పర్యటనలో సీఎం రేవంత్ ప్రకటన › 6

## 50:50 ఆశతోనే అరాచకం!

- షాద్‌నగర్ ఘటనలో ఫిర్యాదుదారుతో పోలీస్ కుమ్మక్కు
- రికవరీ సొమ్ములో సగం వాటా తీసుకునేలా ఒప్పందం
- అందులో భాగంగానే దళిత మహిళ పై థర్డ్‌డిగ్రీ
- టెక్నాలజీని వదిలి మూసపద్ధతిలో లాకప్ విచారణ
- అసెంబ్లీ నేపథ్యంలో బయటకు రాకుండా జాగ్రత్త

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): 'విధి నిర్వహణలో వచ్చే జీతం, పేరు ప్రఖ్యాతల కంటే అప్పనంగా వచ్చే సొమ్ముకు ఆశపడే షాద్‌నగర్ ఘటనలో పోలీసులు అరాచకానికి పాల్పడ్డారా?' అంటే 'అవును' అనే సమాధానమే వస్తున్నది. ఒకటీ అరా కాదు.. పోయిన 22 తులాల బంగారం రికవరీ చేస్తే ఏకంగా › 3వ పేజీలో



పోలీస్ వేధింపుల బాధితురాలిని పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు సబిత, వాణీదేవి తదితరులు

## ఈ నగరానికి ఏమైంది?



### బాలికను నిర్బంధించి లైంగికదాడి › 3

- ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు అఘాయిత్యం
- బేగంపేటలో ఘటన.. పరారీలో నిందితుడు
- వరుస ఘటనలతో నగరవాసుల్లో ఆందోళన

### హైదరాబాద్‌లో బాలుడి కిడ్నాప్?

- 24 గంటలు గడిచినా దొరకని ఆచూకీ
- 4 బృందాలతో గాలింపు: సీఐ నాగరాజు
- అదృశ్యమా? కిడ్నాపా? అని అనుమానం

› 3



ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

'రాచకొండలో అరాచకకాండ'పై

### 2 రోజుల్లో నివేదికివ్వండి

- ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు జిల్లా కలెక్టర్ ఆదేశం
- ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ శశాంక్ తనిఖీ
- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

› 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| 12 Eggs | 80 | 148 |
| Retail Rate | Retail Live Bird kg | Skin Less kg |
| ₹ 56 | 102 | 168 |

Conditions Apply

Issued in the interest of consumers